క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం బొంగ్లూర్‌లోని ప్రమీద గార్డెన్‌లో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరుతూ కార్యకర్తలను సమాయత్తం చేయడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నమన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌లు హాజరవుతారని తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి, సోషల్‌మీడియా నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రాక

మంచాల: మంచాల మండల కేంద్రంలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు ఎద్మా నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మంచాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10-00 గంటలకు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని దీనికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణరథోత్సవాలు

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, రథోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండోజు బాలక్రిష్ణచారి, ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ఉమాకాంత్‌చారి, కోశాధికారి నాగార్జున ఉపేంద్రచారిలు తెలిపారు. ఉదయం స్వామి వారికి మహాభిషేకం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండీ పారాధన, అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన నిర్వహిస్తారని పేర్కొన్నారు. శనివారం ఉదయం 11.15గంటలకు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణం, అన్నదానంతో పాటు సాయంత్రం హోమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రిక అందజేసిన వడ్డెర సంఘం

కడ్తాల్: ఈదమ్మ దేవత కల్యాణానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డికి స్థానిక వడ్డెర సంఘం నాయకులు అందజేశారు. మండల కేంద్రంలో 16వ తేదీ నుంచి 17వరకు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండికోట నర్సింహ, యాదయ్య, ఓర్సు యాదయ్య, బోసు వెంకటేశ్, నాగార్జున, సత్యానారయణ, వడ్డెరాజు, శ్రీను, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన మాల కులసంఘం సభ్యులు

తుర్కయంజాల్: తుర్కయంజాల్ మాల నూతన కార్యవర్గాన్ని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెవుల దశరథ్, గౌరవ అధ్యక్షుడిగా ఓనమాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్, కడారి శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి తావుల శ్రీధర్, కోశాధికారి చెవుల నరేందర్, సంయుక్త కార్యదర్శి చక్రపాణి, వంశీ, రావుల యాదయ్య, గౌరవ సలహాదారులుగా తావుల జగన్, కమిటీ సభ్యులుగా విష్ణు, బలరాం, నవీన్, కిరణ్, రాంప్రసాద్, వినోద్, సాయికృష్ణ, భాస్కర్, ఎన్నుకున్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం శుక్రవారం నిర్వహిస్తున్న కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ అన్నారు. నూర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరుకానున్నారు.



ఆమనగల్లులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరిస్తున్న ముస్లింలు



కడ్తాల్‌లో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



ఇబ్రహీంపట్నం రూరల్: ఈద్గా వద్ద ఎమ్మెల్యే తనయుడు అభిషేక్‌రెడ్డి

ఘనంగా ఈదుల్ ఫితర్

నియోజక వర్గంలోని పలు మండలాలు, ఆయా గ్రామాల్లో ఈదుల్ ఫితర్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గాల వద్ద నమాజ్ చేశారు. ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్, పీసీసీ నాయకుడు మర్రి నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే తనయుడు అభిషేక్‌రెడ్డిలు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



కడ్తాల్: ప్రార్థనలు నిర్వహిస్తున్న చిన్నారులు



తుర్కయంజాల్‌లో



ఇబ్రహీంపట్నం రూరల్: మంగళ్‌పల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



యాచారం: నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



మాడ్గుల: సందేశమిస్తున్న మత గురువు



తలకొండపల్లి: వెల్జాల్‌లో శ్రీనివాసుయాదవ్, తదితరులు



మంచాల: ఆరుట్లలో ఆలింగనం చేసుకుంటున్న చిన్నారులు



అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం రూరల్: శుభాకాంక్షలు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు



యాచారం: శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేత రమేష్‌గౌడ్ తదితరులు

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గురువారం పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచ్ కందాల లక్ష్మారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఏనుగు ఆనంద్‌రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, కాకుమాను చిన్నయ్య, రాజు గౌడ్, శ్రీను నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండలంలోని ఎల్మినేడు గ్రామంలో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

యాచారంలో..

యాచారం: ఎలిమినేడు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, సీనియర్ నాయకులు యాదయ్యగౌడ్, రాజునాయక్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



మాదాయిపల్లిలో ఆరాధానోత్సవాల్లో భక్తులు

మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్

తలకొండపల్లి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మాదాయిపల్లిలో శ్రీ సద్గురు యోగి బాలీశ్వరి మాత ఆశ్రమంలో గురువారం ఆరాధనోత్సవాలను నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి కందూర్ శంకరయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను జరిపారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూమానందస్వామి, దయానందస్వామి, సరేష్‌స్వామి, విశ్వామిత్ర స్వామి, తపోభూమిస్వామి, శ్రీనివాసురెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, లక్ష్మయ్య, అంజయ్యగౌడ్, మహేష్, శ్రీశైలం, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఓర్వలేకే విమర్శలు'

కొత్తూరు: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్‌లు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదర్శన్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన పట్టణంలో పలువురు నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రచార రథంతో పాటు ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినట్లు ఆరోపించారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి

మహనీయుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో బీసీ సంక్షేమ సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో, బీసీ సంక్షేమ హాస్టళ్లలో, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని జ్యోతి బాపూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పలువురు నివాళులర్పించారు.



చింతపట్లలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ



కడ్తాల్: పూలే జయంతిలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, తదితరులు



యాచారం: నివాళులర్పిస్తున్న ముస్లింలు



కడ్తాల్: జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆమనగల్లులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



ఇబ్రహీంపట్నం: నివాళి అర్పిస్తున్న పీఆర్టీయూ మండల శాఖ

వేతనాలు చెల్లించండి

మంచాల: పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం లోయపల్లి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కృష్ణ, హతిరాం, రవి, కుమార్, సాలమ్మ, రమేశ్, లచ్చు, రాములమ్మ, సత్తయ్య, సరిత, ఆగమ్మ, వనజ తదితరులు పాల్గొన్నారు.



లోయపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు